# Grand Test – 3

**సాంఘిక శాస్త్రం – 10వ తరగతి**

**Topic: సమాచార నైపుణ్యాలు (పేపర్ 1)**

Star Batch

1. దిగువ పట్టికను ఆధారంగా బార్ గ్రాఫ్ ను గీయండి?

*పట్టిక 4 : కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు*

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

2. దిగువ పట్టికను చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*పట్టిక 5 : 2013 లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు*

| దేశం | తలసరి ఆదాయం, డాలర్లలో | ఆయు: ప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

ఎ. భారతదేశం కంటే మానవాభివృద్ధిలో మెరుగైన స్థాయిలో గల దేశం ఏది?

బి. భారతదేశం కంటే తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణంలో మెరుగుగా గల దేశం ఏది?

సి. తలసరి ఆదాయం తక్కువగా వున్నప్పటికి, ఆయుఃప్రమాణం ఎక్కువగా వుండటానికి కారణం ఏమై వుండవచ్చు?

డి. మానవాభివృద్ధి సూచికలో ప్రధాన అంశాలు ఏవి?

3. దిగువ పట్టికను చదివి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

*పట్టిక 1 : భారతదేశంలో పరిశ్రమలవారీగా కార్మికుల వివరాలు, 2009-2010 (%)*

| రంగం | నివాస స్థానం | | స్త్రీ, పురుషులు | | మొత్తం |
|---|---|---|---|---|---|
| | గ్రామీణ | పట్టణ | పురుషులు | స్త్రీలు | కార్మికులు |
| వ్యవసాయ రంగం | 68 | 8 | 47 | 69 | 53 |
| పారిశ్రామిక రంగం | 17 | 34 | 34 | 16 | 22 |
| సేవల రంగం | 15 | 58 | 19 | 15 | 25 |
| మొత్తం | 100 | 100 | 100 | 100 | 100 |

ఎ. వ్యవసాయ రంగంలో అత్యధిక మంది కార్మికులు ఏ ప్రాంతంలో నివసిస్తున్నారు?

బి. కంటే అధికంగా పట్టణ ప్రాంత పనివారు ఏ రంగాలలో ఉపాధి పొందుతున్నారు?

సి. స్త్రీలు ఏ రంగాలలో కొద్ది శాతం మాత్రమే ఉపాధిని పొందుతున్నారు?

డి. మొత్తం కార్మికులలో ఎక్కువ వాటా ఉపాధిని కల్పిస్తున్న రంగం ఏది?


4. దిగువ పట్టిక ఆధారంగా 'పై చార్ట్' ను రూపొందించండి.

**పట్టిక 2 : వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాల పాత్ర**

| రంగం | వాటా (మొత్తంలో శాతం) | |
|---|---|---|
| | ఉపాధి | స్థూలజాతీయ ఉత్పత్తి |
| వ్యవస్థీకృత | 8 | 50 |
| అవ్యవస్థీకృత | 92 | 50 |
| మొత్తం | 100 | 100 |

5 అహ్మదాబాదు నగరంలో జరిపిన అధ్యయనంలో 15 లక్షల కార్మికులు ఉండగా అందులో 11 లక్షల మంది అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారని తెలిసింది. ఆ సంవత్సరం (1997–98) లో నగరం మొత్తం ఆదాయం 6000 కోట్ల రూపాయలు. అందులో వ్యవస్థీకృత రంగం వాటా 3200 కోట్ల రూపాయలు. ఈ గణాంకాలను ఒక పట్టిక రూపంలో ఇవ్వండి. పట్టణంలో మరింత ఉపాధి కల్పించే మార్గాలు ఏమిటి? $AS_3$

6. దిగువ బార్ గ్రాఫ్ ను పరిశీలించి, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.





ఎ. పట్టణ జనాభా పెరుగుదలకు ప్రధాన కారకం ఏది?

బి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లటం వల్ల 1981-91 దశకంలో ఎంత పట్టణ జనాభా పెరిగింది?


సి. ఈ బార్ గ్రాఫ్ దేనిని గురించి తెలుపుతుంది?

డి. 1961-71 దశకంలో అతి తక్కువ పట్టణ జనాభా పెరుగుదలకు కారకం ఏది?

౭. క్రింది 'పై చార్ట్' ను పరిశీలించి, రెండు వాక్యాలను రాయండి.




౮. దిగువ క్లైమో గ్రాఫ్ ల ఆధారంగా, క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




ఎ. జైపూర్ లో అత్యంత చల్లగా ఉండే నెల ఏది?

బి. జైపూర్, చెన్నై శీతోష్ణస్థితులలో తేడాలు ఏమిటి?

సి. చెన్నైలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఏ నెలలో నమోదయ్యాయి?

డి. చెన్నైలో వర్షకాలం, జైపూర్ తో పోల్చితే ఏ విధంగా భిన్నమైనది?